క్లుప్తంగా

సేవలతోనే గుర్తింపు



ఎస్‌ఐ శ్రీరంగులు దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వర్తిస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీరంగులు దంపతులకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరంగులు 41 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభించిన యువత

ఎచ్చెర్ల: మురపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద టీం ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ జన్మదినం సందర్భంగా చిన్నమురపాక యువత మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రయాణికులకు మజ్జిగ, మినరల్ వాటర్ అందజేశారు.

అంబేడ్కర్ ఆశయాలు సీఎం జగన్‌తోనే సాధ్యం



ధర్మాన ప్రసాదరావుతో దళిత సంఘాల నేతలు

శ్రీకాకుళం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమవుతాయని శ్రీకాకుళం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయం వద్ద దళితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తామని సీఎం మేనిఫెస్టోలో ప్రకటించడం గొప్ప విషయమన్నారు. సమావేశంలో పార్టీ నేతలు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, మెంటాడ స్వరూప్, గోరు అనిత, కంఠ వేణు, బలగ ప్రకాష్, విజయభాస్కర్, కోణార్క్ శ్రీను, నాగరాజు, మండవల్లి రవి, బైరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థినులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 24 మంది విద్యార్థులను మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షురాలు పి.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేడీ కిషోర్‌కు సత్కారం



పశుసంవర్ధకశాఖ జేడీ కిషోర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): క్రమశిక్షణకు, నీతి నిజాయితీకి మారుపేరు పశుసంవర్ధక శాఖ జేడీ ఎం.కిషోర్ అని అడిషనల్ డైరెక్టర్ వై.సింహాచలం అన్నారు. జేడీ కిషోర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ మంగళవారం శ్రీకాకుళంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసంచాలకులు ఎం.జగన్నాథం, జయరాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజగోపాల్, కార్యదర్శి చంద్రశేఖర్, వి.ఎ.ఎస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సెక్రటరీ హరికృష్ణ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమణ, పారావెట్స్ ఫెడరేషన్ చైర్మన్ తిరుమలరావు పాల్గొన్నారు.

వేసవి శిబిరానికి విశేష స్పందన



పెయింటింగ్‌లో శిక్షణ పొందుతున్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలో చిల్డ్రన్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలు చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పెయింటింగ్ టీచర్ దుర్గాప్రసాద్ చిత్రలేఖనంలో మెలకువలు వివరించడమే కాకుండా రంగులు, తెల్ల కాగితాలను కూడా ఉచితంగా అందజేస్తున్నారు. ప్రముఖ నాట్యకారిణి నీరజా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చిన్నారులకు కూచిపూడి నేర్పిస్తున్నారు. నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్ పర్యవేక్షిస్తున్నారు.

జలజీవన స్రవంతిలోకి..



- రూ. 1237 కోట్ల వ్యయంతో జలజీవన్‌మిషన్ పనులు
- తాగునీటి సమస్యలకు చెక్ పెట్టిన ప్రభుత్వం
- ఇప్పటికే పలుచోట్ల ఇంటింటా కుళాయిలు ప్రారంభం

సరుబుజ్జిలి :

గత ప్రభుత్వాల హయాంలో గుక్కెడు తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడిచిన సందర్భాలు కోకొల్లలు. అనేక గ్రామాల ప్రజలకు చెలమ నీరే ఆధారంగా ఉండేది. వీటన్నింటికి జగనన్న ప్రభుత్వం చరమగీతం పలికింది. కేంద్రం సాయంతో ప్రతి గ్రామానికి పైపులైన్‌లు ఏర్పాటు చేసి రక్షిత పథకాలు నిర్మించి ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేస్తోంది. ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో ట్యాపులు, కొత్త రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం పూర్తికాగా, మరికొన్ని చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి.



గాలికొదిలేసిన గత పాలకులు..

టీడీపీ హయాంలో జనాభా సామర్థ్యానికి తగిన విధంగా బోర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల తాగునీటికి జనం ఇబ్బందులు పడేవారు. ఉన్న వనరుల పై తీవ్ర ఒత్తిడి పెరిగి మూన్నాళ్లకే మూలకు చేరేవి. దీంతో జగనన్న ప్రభుత్వం మిషన్ అమలులో నూతన విధానం అవలంభించింది. ప్రతి గ్రామానికి రిగ్‌బోర్లు, రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేసి ప్రతిఇంటికి ట్యాప్‌వేసి నీటిని అందిస్తున్నారు. తాగునీటి అవసరాలు తీరడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పురుషోత్తపురంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం



రొట్టవలసలో అందుబాటులోకి కుళాయి

చెలమ నీటి బాధతప్పింది



మాది వంశధార నదీతీరప్రాంత గ్రామం. వేసవి వచ్చిందంటే గ్రామాల్లో బోర్లు, నేలబావులు ఇంకిపోయేవి. తాగునీటి కోసం బిందెలు పట్టుకొని నది వద్దకు వెళ్లి చెలమ నీరు తేవాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఇంటికే కుళాయి పైపు లైన్ ద్వారా తాగునీరు అందుతోంది.

– గుగ్గిలి లక్ష్మి, పురుషోత్తపురం, సరుబుజ్జిలి మండలం

నీటి సమస్య తీరింది



తెల్లవారిందంటే తాగునీటి కష్టాలు మొదలయ్యేవి. బోర్లు, నేలబావుల వద్ద గంటల తరబడి వేచి ఉండేవాళం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు స్వచ్ఛమైన తాగునీటిని నేరుగా ఇంటివద్దకే అందిస్తున్నారు.

– మూడడ్ల భద్రమ్మ, రొట్టవలస, సరుబుజ్జిలి మండలం



రొట్టవలసలో కుళాయి నీటితో మహిళలు

నియోజకవర్గం	మొత్తం పనులు	కేటాయించిన నిధులు (రూ.కోట్లు)
ఆమదాలవలస	344	157.32
ఎచ్చెర్ల	617	195.22
ఇచ్ఛాపురం	620	138.66
నరసన్నపేట	636	158.82
పలాస	631	150.70
పాతపట్నం	825	177.60
శ్రీకాకుళం	363	98.02
టెక్కలి	786	161.00

మేలు చేసిన వారిని మర్చిపోవద్దు



గార: మంత్రి ధర్మాన ప్రసాదరావుకు తిలకం దిద్దుతున్న మహిళలు

- చంద్రబాబువి బూటకపు హామీలు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తుంచుకుని ఓటు వేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ గార మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి ఆధ్వర్యంలో మంగళవారం కొమరవానిపేట, బచ్చువానిపేట, తోనంగి, నక్కపేట, గొర్లెవానిపేట, సుగ్గుదాలినాయుడుపేట, కె.మత్స్యలేశం, కళింగపట్నం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వాసులు కరోనా సమయంలో వీరావళిలో ఉండిపోతే ఇక్కడి నుంచి మీ అధ్యక్షుడిని, అధికారులను అక్కడికి పంపించి బస్సుల ద్వారా తీసుకువచ్చిన సంగతి మర్చిపోవద్దన్నారు. కేంద్రం ఇచ్చిన సంస్థల్లో జిల్లాకు ఒక్కటైనా చంద్రబాబు ఇచ్చాడా అని ప్రశ్నించారు. పాకిస్తాన్‌లో ఉన్న మత్స్యకారులను సురక్షితంగా ఇంటికి తీసుకొచ్చామన్నారు. మోసం చేసిన చంద్రబాబుకు ఓటువేస్తారో, హామీలను అన్నీ అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరిస్తారో మీరే నిర్ణయించుకోవాలన్నారు. కళింగపట్నం బీచ్‌కు పూర్వ వైభవం తెస్తామని, రూ.7.51 కోట్లు నిధులు సైతం మంజూరయ్యాని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, పుల్లటి నాగేశ్వరరావు, ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృథ్వీరాజ్,*ఎశ్రీహరిరావు, జల్లు రాజీవ్, అరవల రామకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, గంగు రామారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, కోడ లక్ష్మయ్య, మూసాఫల్గుణరాజు, దాసరి పోలయ్య, దత్తాత్రేయ, పేరయ్య, ఆనందరావు, బాబూరావు, లక్ష్మణరెడ్డి, గణేష్‌రెడ్డి, ఎర్రన్న రెడ్డి, రాజారావు, సుగ్గ మధురెడ్డి, గుజ్జల ఆదిలక్ష్మి, గుజ్జల రామారావు, ఆంజనేయరెడ్డి, కుశాలరెడ్డి, గోవిందరెడ్డి, సర్పంచ్ బి.లలిత, ఎంపీటీసీ మైలపల్లి చంద్రామతి, ఎర్రన్న, కెప్టెన్ ఎర్రన్న, గుంటు రామచంద్రరావు, పప్పు పోలీసు, సర్పంచ్ తమ్మిన అప్పలరాజు, మజ్జి రమణ, అప్పలరెడ్డి, దీర్ఘాశి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



కె.మత్స్యలేశంలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం రూరల్: వేతనదారులతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళంరూరల్: శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కోరారు. శ్రీకాకుళం రూరల్ మండలం లంకాం, లింగాలవలస గ్రామాల్లో మంగళవారం ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీగా పేరాడ తిలక్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



బ్యాంకర్స్ కాలనీలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్



చిన్నబరాటం వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



జి.సిగడాం: సీతంపేటలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే కిరణ్‌లకు తిలకం దిద్దుతున్న మహిళ

- చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్, ఎంపీ బెల్లాన

జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడుకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జి.సిగడాం మండలం వాండ్రంగి, ఆనందపురం, సీతంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు నిలిపివేస్తారన్నారు. జగనన్నను గెలిపిస్తే ఇంటింటికి సంక్షేమ ఫలాలు చేరుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు చిత్తిరి మోహన్, వడిశ మహేశ్వరరావు, గేదెల మల్లిబాబు, బుడారి లక్ష్మణరావు, ఎంపీటీసీ గేదెల నారాయణరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, ఏసీజీసీఎస్ కన్వీనర్లు మాడుగుల మురళీధర్‌బాబా, డోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, పిల్లల శివకుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, ఏర్నేన ప్రకాశరావు, తిరుమరెడ్డి గౌరీశంకరరావు, గోవిందరావు, ధర్మారాజ్, శ్రీనివాసరావు, రమణ, లక్ష్మణరావు, వెంకటరమణ, రాములు పాల్గొన్నారు.

రణస్థలం: చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు నమ్మరని మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, ఎంపీపీ పిన్నింటి రజిని తెలిపారు. కొచ్చెర్ల, జీరుపాలెం పంచాయతీల్లో వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏఎంసీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు, వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, జిల్లా మహిళ కార్యదర్శి గురాన మానస, మహంతి పెదరామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం బెజ్జిపురం, తాళ్లవలస, బొంతుపేట గ్రామాల్లో గొర్లె పరిమళ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, వైస్ ఎంపీపీలు, ఉలకాపు శ్రీను, అలుపన రమణమ్మ, బొంతు సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: కొచ్చెర్లలో మాట్లాడుతున్న గొర్లె పరిమళ, పిన్నింటి రజిని



రణస్థలం: జీరుపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పిన్నింటి సాయికుమార్



ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి గొర్లె పరిమళ

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్. చిత్రంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

ఎచ్చెర్ల క్యాంపస్: పోలింగ్ సమీపిస్తున్నందున నాయకులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే, ఎచ్చెర్ల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. విజయనగరం ఎంపీ, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి మంగళవారం ఎచ్చెర్లలో గ్రామ స్థాయి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఎచ్చెర్ల మండలంలో 28 గ్రామ సచివాలయాలు పరిధిలో ఉన్న 309 పోలింగ్ కేంద్రాల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ గృహ సారథులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో వివరించాలని సూచించారు. ఎంపీ బెల్లాన మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని, నాయకులు సమష్టిగా శ్రమిస్తే మంచి మెజారిటీ వస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్లాడ హేమమాలినీ రెడ్డి, నాయకులు సనపల నారాయణరావు, జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దనరెడ్డి, బొడ్డేపల్లి సుధాకర్, ముద్దాడ శంకర్, పంచిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వెంటే యాదవులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

రణస్థలం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి వెంటే యాదవులంతా ఉన్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ యాదవులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రెండు సార్లు అసెంబ్లీ టికెట్ యాదవులకు ఇచ్చి గుర్తించినది వైఎస్సార్‌సీపీయేనని చెప్పారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, మూడు ఎంపీపీలు, ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు ఎమ్మెల్సీ, ఆరుగురు ఎమ్మెల్యే, ఇద్దరికి రాష్ట్ర మంత్రులు, 3 కార్పొరేషన్ చైర్మన్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల బరిలో 8 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా, ముగ్గురు ఎంపీ అభ్యర్థులుగా ఉన్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో యాదవులను ఈ స్థాయిలో ఎవరూ గుర్తించలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.5 లక్షల మంది యాదవ ఓటర్లు ఉన్నారని, ఒకరో ఇద్దరో వాళ్ల స్వలాభం కోసం వైఎస్సార్‌సీపీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. యాదవులంతా ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గద్దిబోయిన కృష్ణయాదవ్, ఇదదాసుల తిరుపతిరాజు యాదవ్, కరగాన వల్లభరావు యాదవ్, శెనగల శ్యామ్‌యాదవ్, ముద్దాడ రాజశేఖర్ యాదవ్, జోగ శ్రీనివాస్ యాదవ్, ఇప్పిలి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికల నిర్వహణ

- శిక్షణ తరగతుల్లో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్



శ్రీకాకుళం పాతబస్టాండ్: శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్



ఎచ్చెర్ల క్యాంపస్: శిక్షణ తరగతులు పరిశీలిస్తున్న కలెక్టర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పీఓలు, ఏపీఓల శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. ఈవీఎంల నిర్వహణ, స్లిప్పులను భద్రపరచడం తదితర అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రణాళికాబద్ధంగా ఎన్నికలకు సిద్ధం కావాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి పీవోలు, ఏపీవోల శిక్షణ తరగతులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాక్ పోలింగ్ స్లిప్‌లు జాగ్రత్తగా ఉంచాలని, ఈవీఎంలు మొరాయిస్తే సాంకేతిక నిపుణులు సహాయం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఆర్వో లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

ధర్మశాస్త ట్రస్ట్ సేవలు అభినందనీయం

శ్రీకాకుళం అర్బన్: శ్రీ ధర్మశాస్త సన్నిధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 రోజుల మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. నగరంలోని జెండాల వీధిలో ధర్మశాస్త సన్నిధానం అధ్యక్షుడు బరాటం సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కుటుంబాలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: మండలంలోని అర్జునవలస పంచాయతీ గిరివానిపాలెంలో టీడీపీకి చెందిన 60 కుటుంబాలు, లావేరు మండలం అప్పాపురం పంచాయతీలో 15 కుటుంబాలు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సమక్షంలో మంగళవారం వైఎస్సార్ సీపీ చేరాయి. పార్టీలో చేరిన వారిలో గుడ్డాల తవుడు, అల్లి గౌరినాయుడు, పైడినాయుడు, కొట్ల అప్పలనాయుడు, కొంచాడ శివ, పుట్టక సత్యం, కొట్ల ముసాన్, నొక్కట్ల పండోడు, పతివాడ గోవింద, ముంగిశెట్టి సంతోష్, సూరి, నక్కిన సూర్యారావు తదితరులు ఉన్నారు. అర్జునవలసలో జరిగిన ఈ కార్యక్రమంలో మీసాల లక్ష్మీరామునాయుడు, వైస్ సర్పంచ్ రామిశెట్టి మహేష్, నాయకులు కెల్ల రామక్రిష్ణ, కొత్తకోట్ల ఆదినారాయణ, జగ్గురోతు సత్యనారాయణ, యోహాన్, మావురి భాస్కరరావు పాల్గొన్నారు.